క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి ఎస్‌టీయూ కృషి



వెంకటాపురం(కె): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టీయూ చేస్తున్న కృషి అభినందనీయమని ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ఎస్‌టీయూ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌టీయూ మండల అధ్యక్షుడు రామారావు,ప్రధానకార్యదర్శి లాలయ్య, జిల్లా నాయకులు రాంబాబు, రమణయ్య, శేషాచలం, గోవర్ధన్, సమ్మక్క, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్‌పై దృష్టి సారించాలి



వెంకటాపురం(కె): మండలంలో పంచాయతీ సిబ్బంది అధికారులు అవెన్యూ ప్లాంటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ అంటి నాగరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీల్లో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, మొక్కల చుట్టు ట్రీ గార్డ్‌లను ఏర్పాటు చేయాలని అన్నారు. మండలంలో విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్న పశువుల నియంత్రణపై, ఈ హెల్త్ ప్రొఫైల్, రెవెన్యూ సదస్సులపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ రహీమ్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



ఏటూరునాగారం : మండలంలోని రామన్నగూడెంకు చెందిన పల్లా సమ్మయ్య అనారోగ్యానికి గురి కాగా ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందగా వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.45వేల చెక్కును మంగళవారం మండల కేంద్రంలో అందజేసినట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీష్ కృషితో అతడికి చెక్కు వచ్చిందన్నారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, మండల సమన్వయ బాధ్యులు ముడుతనపల్లి మోహన్, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, నాయకులు కృష్ణ, సర్దార్, రాంనర్సయ్య, చంద్రబాబు, రాంబాబు, ఆనంద్, ఆరీఫ్, సఫియా, కిరణ్, శ్రీనివాస్, ఖాజాపాషా, ముత్తయ్య, రామకృష్ణ, చిన్ని పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఏటూరునాగారం : స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టు టీచర్లుగా పాత్ర పోషించి తోటి విద్యార్థులకు బోధన చేశారు. అనంతరం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పీవై లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా గొప్పదని, ఆ దశలో మంచిమార్గాన్ని ఎన్నుకొని ముందుకు వెళ్లాలన్నారు.

9న అప్రెంటిస్ మేళా

భూపాలపల్లి అర్బన్ : ఐటీఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 9న అప్రెంటిస్ మేళాను నిర్వహించనున్నట్లు స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ జగన్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ట్రేడ్‌లలో ఐటీఐ పాసైన వారికి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆధ్వర్యంలో అప్రెంటీస్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. మేళాలో పాల్గొనే వారు అప్రెంటిస్.ఓఆర్‌జీ.ఇన్ వైబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

స్ఫూర్తి ప్రదాత.. సావిత్రిబాయి పూలే



ఏటూరునాగారం: కేజీబీవీలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్‌ఓ పీవై లక్ష్మీ

ములుగు రూరల్ : నేటి సమాజానికి స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. మహిళా ఉపాధ్యాయురాలు పూలే 192వ జయంతి వేడుకలను మండలంలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలుని సన్మానించారు. ముందుగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ యాదగిరి మాట్లాడుతూ మహిళా విద్య కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి ఆమె అని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, శ్రీదర్‌రావు, సురేష్, రాంరెడ్డి, సత్యం, రవి, రాంచంద్రం, బాలక్రిష్ణ, రాజ్‌నాయక్, వినోద్‌కుమార్, మమత పాల్గొన్నారు.

ఏటూరునాగారం : సావిత్రి బాయిపూలే ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు ఖలీల్‌ఖాన్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, నాయకులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి ఎస్ఓ పీవై లక్ష్మి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం మహిళా ఉపాధ్యాయులు రమాదేవి, శ్రీదేవి, స్వరూప, రమాదేవి, విజయ, హరిత, వరలక్ష్మి, అక్తరున్నిసా, ప్రశాంతి, లత, స్వరూప పీజీ సీఆర్‌టీలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో..

మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి వైస్ ప్రిన్సిపాల్ బీజాంబి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రసాయనశాస్త్ర అధ్యాపకుడు రఘుపతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కన్నాయిగూడెం : స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కృష్ణ సావిత్రిబాయి పూలే 192 జయంతి ఉత్సవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ములుగు రూరల్: మహిళా ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న సహ ఉపాధ్యాయులు



కన్నాయిగూడెంలో..



వెంకటాపురం(కె)లో..

'తొలిమెట్టు'తోనే విద్యార్థులకు పురోగతి

● ఎంపీపీ జనగం సమ్మక్క



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సమ్మక్క

కన్నాయిగూడెం : విద్యార్థులు చదువులో రాణించడానికి ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంతో విద్యార్థుల పురోగతి మెరుగుపడుతుందని ఎంపీపీ జనగం సమ్మక్క, ఎంఈఓ రాజేష్ అన్నారు. మండల పరిధిలోని ముప్పనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలల్లో మండల లెవల్‌లో తొలిమెట్టు కార్యక్రమాన్ని మండల విద్యాభివృద్ధి నోడల్ అధికారి మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సమ్మక్క, ఇన్‌చార్జ్ ఎంఈఓ ఎల్.రాజేష్ హాజరైయ్యారు. కార్యక్రమంలో కృత్రిమ పరికరాలతో మేల లెర్నింగ్, టీచింగ్, ఎగ్జిబిషన్ కాంబినేషన్ విద్యార్థులతో నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారిలో తెలుగులో 5, ఆంగ్లంలో 5, గణితంలో ఐదుగురు విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక, ఉప సర్పంచ్ రాంబాబు, స్కూల్ చైర్మన్ అంజయ్య, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, నర్సింహారావు, స్వరూప, సుమలత, కోరగట్ల రవిందర్, సంతోష్, వెంకట్, నరేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

'చలో ములుగు'ను జయప్రదం చేయండి

వెంకటాపురం(ఎం): యునెస్కో గుర్తింపు పొందిన అత్యద్భుత శిల్పా కళాఖండం అయిన 'రామప్పకు' సింగరేణి కంపెనీ ఓపెన్ కాస్టు మైనింగ్ పేరిట ముప్పు తలపెట్టబోతుందని రామప్ప పరిరక్షణ కమిటీ సభ్యుడు నల్లెల్ల రాజయ్య పేర్కొన్నారు. రామప్పకు ఉన్న సింగరేణి ముప్పును విరమించుకోవాలని కోరుతూ రామప్ప పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చలో ములుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.రామప్పను ఒక శిల్ప కళా విశ్వవిద్యాలయంగా భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. చలో ములుగు నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. రామప్పగుడి ప్రేమికులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఇళ్లు



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటుందని భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో నిరుపేదలందరికీ డబుల్‌బెడ్ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యనారాయణరావు హాజరై మాట్లాడుతూ గతంలో నిరుపేదలను ఆదుకున్న పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేదకు తక్షణమే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో పాలిస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చేప్పే రోజులు దగ్గరగానే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, జిల్లా, మండల నాయకులు మార్క విజయ్, దబ్బెట రమేష్, ముకిరాల మధువంశీకృష్ణ, ఓరం సమ్మయ్య, దూడపాక శంకర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కోంరయ్య, ఎంపీటీసీ దబ్బెట అనిల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు స్వరాజ్య వేదిక సంస్థపై వ్యాఖ్యలు సరికాదు

మల్హర్ : రైతు స్వరాజ్య వేదిక సంస్థపై బీఆర్‌ఎస్ నాయకుడు, రైతుబంధు సమితి అధ్యక్షుడు రాజేశ్వరరెడ్డి అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులు చేయడం సరికాదని కాటారం సబ్‌డివిజన్ ప్రజా సంఘాల నాయకులు మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల, గ్రామీణ ప్రజలు, ఆదివాసీ సమస్యల పనులపై మొదలు పెట్టిన రైతు స్వరాజ్య వేదిక గత 12 సంవత్సరాలుగా స్వతంత్ర వ్యవస్థగా పని చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికి రెండు రాష్ట్రాల్లో తన కార్యాచరణ కొనసాగిస్తుందని తెలిపారు. వ్యవసాయం రాష్ట్ర పరిధిలోని అంశం, బాధిత కుటుంబాల పరిహారం గూర్చి, రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం రాష్ట్ర పరిధిలోని అంశంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుండటతోనే బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో సబ్‌డివిజన్ నాయకులు పీక కిరణ్, అక్కల బాపు, లచ్చన్న, రాములు, సమ్మరాజు, నారాయణ పాల్గొన్నారు.

మట్టి తరలింపునకు రోడ్డు నిర్మాణం



చెరువులో వేసిన మట్టి రోడ్డు

మల్హర్ : ఎలాంటి అనుమతు లేకుండా అక్రమంగా మట్టిని తరలించడానికి ఏకంగా చెరువులోనే కొందరు వ్యక్తులు మట్టిరోడ్డు నిర్మాణం చేపట్టారు. మండలంలోని మల్లారం శివారులోని మానేరుపై నిర్మిస్తున్న చెక్‌డ్యాం మరమ్మతు పనుల నిమిత్తం మండలంలోని పెద్దతూండ్ల కాస్రవద్ద ఉన్న చెరువు నుంచి మట్టిని తరలించడాన్ని సంబంధిత కాంట్రాక్టర్, సిబ్బంది జేసీబీ సహాయంతో మట్టి రోడ్డు నిర్మించినట్లు సమాచారం. కాగా గతంలో వచ్చిన వరద కారణంగా మానేరులో నిర్మించిన చెక్ డ్యాం ఎక్కడిక్కడ కొట్టుకపోయిన విషయం తెలిసిందే. అక్రమ మట్టి రవాణాపై సమచారం అందుకున్న తహసీల్దార్ జివాకర్‌రెడ్డి, ఆర్ఐ సరితతో కలిసి చెరువులో వేసి రోడ్డును పరిశీలించారు. అనమతులు లేకుండా మట్టి తరలింపుకు ప్రయత్నిస్తే వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

పలిమెల : ఎరువులు ఎంఆర్‌పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ఎం.ప్రభావతి దుకాణాదారులను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని రికార్డులు, బిల్ బుక్కులను, స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. రైతులకు ఎరువుల బస్తాలు కొనేప్పుడు వారికి తప్పకుండా రశీదు ఇవ్వాలని సూచించారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

టేకుమట్ల : మండలంలోని గర్మిళ్లపల్లి శివారు కలికోట మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..గర్మిళ్లపల్లికి చెందిన దాసారపు భాస్కర్ తన ట్రాక్టర్‌లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గ్రామంలో పట్టుకుని ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, భాస్కర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు.

విద్యార్థులు అద్భుతాలు చేయాలి

మహదేవపూర్ : విద్యార్థులు అద్భుతాలు చేయాలంటే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాల్సి ఉంటుందని ఎంపీపీ రాణిబాయి అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరిగిన బోధనోపకరణాల ప్రదర్శనను సర్పంచ్ శ్రీపతిబాపు, తొలి మెట్టు మండల నోడల్ అధికారి శంకరయ్యతో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో శ్రమతో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా తయారుచేసిన ఉపకరణాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్, మహేందర్ రెడ్డి, మణిమాల కాంప్లెక్స్ సెక్రటరీ తిరుపతి, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హద్దులు కేటాయించాలని లబ్ధిదారుల ఆందోళన



ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

చిట్యాల : మండలంలోని జూకల్‌లో 20 ఏళ్లక్రితం అప్పటి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం నివేశన స్థలాలు కేటాయించగా ఇప్పటి వరకు వాటికి హద్దులు కేటాయించలేదని లబ్ధిదారులు అదే స్థలంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ వచ్చిన దాఖలాలు లేవని ముడుతనపల్లి భద్రమ్మ, ముస్కే బొందమ్మ, సరోజన, లింగమ్మ, రవి, శ్రీనుతో పాటు మరికొందరు లబ్ధిదారులు గతంలో ఇచ్చిన భూమి వద్దనే ఆందోళన చేపట్టి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా, మండల అధికారులు స్పందించి మాకు హద్దులు కేటాయించి న్యాయం చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు.

అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అరుణ్

పలిమెల : అనుమానితులు, అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వద్దని, అలాంటి వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై అరుణ్ అన్నారు. మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మండలంలోని అప్పాజీపేటలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రజలు ఎవ్వరూ కూడా వారి వ్యక్తిగత సమాచారం అపరిచితులతో పంచుకోవద్దన్నారు. అనంతరం గ్రామంలోని పిల్లలకు బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మి'అన్ని వర్గాల ప్రజలకు వరం



చెక్కులను పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్ నాగజ్యోతి

మంగపేట: కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం అన్నివర్గాల ప్రజలకు వరం లాంటిదని జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు రూ 33,03,838 చెక్కులను లబ్ధిరులకు అందచేశారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మెంబర్ వలియాబీ, మండల స్పెషలాఫీసర్ తుల రవి, తహసీల్దార్ ఎంపెల్లి శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార మల్లేశ్వర్, ఆర్ఐ నేత కుమారస్వామి, ఎంపీడీఓ శ్రీధర్, మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్, డైరెక్టర్లు సత్యనారాయణ, లక్ష్మణ్ రావు, శ్రీధర్ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

హెల్త్ ప్రొఫైల్ రీసర్వే సకాలంలో పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తుల రవి

మంగపేట: మండలంలోని మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీల పరిధిలో అన్ని సబ్‌సెంటర్లలో హెల్త్ ప్రొఫైల్ రీసర్వే కార్యక్రమాన్ని సకాలంలో రీ సర్వే పూర్తి చేయాలని మండల స్పెషలాఫీసర్ తుల రవి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో పీహెచ్‌సీల వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమంలో జిల్లాలో 60 శాతం మందికి షుగర్, బీపీ ఉన్నట్లుగా వైద్యారోగ్య శాఖకు అందచేసిన నివేదిక నమ్మశక్యంగా లేదని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, జిల్లా వైద్యాధికారి అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. మొదటిసారి నివేదిక ఆధారంగా గుర్తించిన బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మరోసారి పరీక్షలు నిర్వహించి రిపోర్టును అందచేయాలన్నారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శులు పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను సంరక్షించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీధర్, తహసీల్దార్ శ్రీనివాసులు, వైద్యాధికారులు నిఖిల్‌కుమార్, యమున, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన వైద్యులు



ఉషారాణి

కన్నాయిగూడెం : మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి ఉషారాణి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన వైద్యుడు అల్లి నవీన్ ఉన్నత చదువుల కోసం వెళ్లగా ఆ స్థానం ఖాళీ ఏర్పడింది. దీంతో ఉషారాణి చార్జీ తీసుకోగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అభినందనలు తెలిపారు.



సుమలత

ఏటూరునాగారం : మండలంలోని రొయ్యూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుమలతను జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య నియమించారు. గ్రామాల్లో మరింత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు నియామకం చేపట్టినట్లు అప్పయ్య తెలిపారు. మంగళవారం ఆమె విధుల్లో చేరారు.

సమర్థవంతమైన విద్యాబోధనకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సమ్మయ్య

కాటారం : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సమర్థవంతమైన విద్యాబోధన అందించడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌ను జిల్లా సీఎంఓ కిషన్‌రావుతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. పాఠశాలల ఉపాధ్యాయులు స్వయంగా రూపొందించి ప్రదర్శనలో ఉంచిన పలు టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్‌ను అతిథులు పరిశీలించారు. ఎంపీపీ, సీఎంఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందనప్పటికి సొంత ఖర్చులతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సమాజానికి అనుసంధానం చేసే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి మీస రాజమల్లయ్య, ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు కిషన్ నాయక్, రజిత, ఆర్పీలు సత్యం, సురేశ్, రఘునందన్, మోహన్, రాజు, రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రామయ్య

చిట్యాల: మండలంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణులకు , బాలింతలకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఎంపీడీఓ రామయ్య అన్నారు. మండల కేంద్రంలోని 4వ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సెక్టార్ సమావేశం అంగన్‌వాడి టీచర్ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎంపీడీఓతో పాటు మండలంలోని సెక్టార్‌లో పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలని, సమయపాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రవీందర్, ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, ఎంపీఓ హాలీం పాషా, అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణీ, అరుణ, భాగ్యమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మిలియన్ డాలర్స్ రౌండ్ టేబుల్‌కు కిషోర్ ఎంపిక



కిషోర్‌ను సన్మానిస్తున్న చీఫ్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్

వెంకటాపురం(ఎం): మండల పరిధిలోని తిమ్మాపూర్‌కు చెందిన జినుక కిషోర్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మిలియన్ డాలర్స్ రౌండ్ టేబుల్‌కి ఎంపికైనట్లు సీఎల్ఐఏ గుమ్మడి శ్రీశైలం తెలిపారు. అమెరికాలో జరిగే ప్రతిష్టాత్మకమైన సన్మానానికి ఎంపికైనందున ములుగు ఎల్ఐసీ కార్యాలయంలో జినుక కిషోర్‌ను చీఫ్ మేనేజర్ మురళీధర్‌రావు, బ్రాంచ్ మేనేజర్ సోములు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మూర్తి కలిసి మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ అమెరికాలో జరిగే ప్రతిష్టాత్మకమైన సన్మానానికి ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏజెంట్ మిత్రులు సదానందం, రాజమౌళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.